ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

FRIDAY31ST OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 210 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 31 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 210 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## టీజీ సెట్ దరఖాస్తు గడువు పొడగింపు

హైదరాబాద్,అక్టోబర్ 30 తెలంగాణ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్‌షిప్‌కు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్ - 2025 దరఖాస్తు స్వీకరణ గడువును పొడగించినట్లు సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా వచ్చే నెల 6వ తేదీలోగా ఫీజు చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.1500 అపరాధ రుసుముతో 14వ తేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు, రూ.3000 అపరాధ రుసుముతో 21వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. వచ్చే నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తులు ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు వివరించారు. డిసెంబర్ 3వ తేదీ నుంచి అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.

## బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

- దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జాదన్న భట్టి
- బిజెపి విమర్శలను కొట్టి పారేసిన పిసిసి చీఫ్



హైదరాబాద్త్తె,అక్టోబర్ 30అక్షరం న్యూస్)

మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం అంటూ విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని



## ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్..

- అమ్మాయిలు అద్భుత
- ఏడేండ్ల తర్వాత టైటిల్ పోరుకు అర్హత
- దుమ్మురేపిన మహిళల క్రికెట్ జట్టు
- జెమీమా రోడ్రిగ్స్ వీరోచిత సెంచరీ
- సెమీస్‌లో ఆసీస్‌పై విజయం

అమ్మాయిలు అద్భుతం చేశారు! ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అన్న రీతిలో ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఏడుసార్లు విజేత, డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తూ భారత్ వన్డే ప్రపంచకప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. పరుగుల వరద పారిన ముంబై డీవై పాటిల్ స్టేడియంలో కంగారూలను కసిగా వేటాడుతూ ఏడేండ్ల తర్వాత టీమ్‌ఇండియా టైటిల్ పోరుకు అర్హత సాధించింది. వన్డేల్లో రికార్డు లక్ష్యాన్ని అలవోకగా ఛేదిస్తూ మన అమ్మాయిలు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. అబేధ్యమైన ఆసీస్ బౌలింగ్‌ను తుత్తునియలు చేస్తూ ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుంది. ముంబై చిచ్చరపిడుగు జెమీమా రోడ్రిగ్స్ వీరోచిత సెంచరీతో భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ అండగా ఆసీస్‌ను కంగారెత్తించిన రోడ్రిగ్స్ చారిత్రక ఇన్నింగ్స్‌తో కదంతొక్కింది. ఓవైపు సహచరులు నిష్క్రమిస్తున్నా..మొక్కవోని పట్టుదలతో భారత్‌ను విజయతీరాలకు చేర్చింది. అశేష అభిమానుల మద్దతు మధ్య ఆసీస్‌ను నాకౌట్ చేసింది. ఆదివారం దక్షిణాఫ్రికాతో వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.

ముంబై : సొంతగడ్డపై జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత అమ్మాయిలు సంచలన బ్యాటింగ్‌తో ఫైనల్ చేరారు. గ్రూప్ దశలో అభిమానులు ఆశించిన స్థాయిలో ఆడలేక తడబడ్డ భారత్.. కీలక సెమీస్ పోరులో మాత్రం అంచనాలకు మించి దుమ్మురేపింది. నవీ ముంబైలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన రెండో సెమీస్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో మట్టికరిపించి 8 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత సగర్వంగా ఫైనల్ చేరింది. ఆసీస్ నిర్దేశించిన 339 పరుగుల రికార్డు ఛేదనను భారత్.. మరో ఆరు తొమ్మిది బంతులు మిగిలుండగానే 5 వికెట్లు మాత్రమే కోల్పోయి ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది. ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్ (134 బంతుల్లో 127 నాటౌట్, 14 ఫోర్లు) తన కెరీర్‌లోనే మరుపురాని శతకంతో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (88 బంతుల్లో 89, 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా.. 49.5 ఓవర్లలో 338

మిగతా 2వ పేజిలో..

## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

- కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యాన్ని గోదాములకు తరలించాలి
- అవసరమైతే ఫంక్షన్ హాళ్లలో ధాన్యం నిల్వ చేయండి
- తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్ 30అక్షరం న్యూస్)

రాష్ట్రంలో ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు తగినట్లుగా పౌరసరఫరాల విభాగం కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయిందని, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొట్టుకుపోవటం రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించిందని అన్నారు. కల్లాల్లో, ఐకేపీ కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే దగ్గర్లోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మిల్లుల, గోదాములు అందుబాటులో లేని చోట దగ్గరలో ఉన్న ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం పర్యవేక్షణ

మిగతా 2వ పేజిలో..



## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన**

సిద్దిపేట,అక్టోబర్ 30అక్షరం న్యూస్)

సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని..

మిగతా 2వ పేజిలో..

## నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సిఎం పర్యటన

- రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి
- విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్30అక్షరం న్యూస్)

ఇది వరి కోతల కాలం..కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దానికి అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్

మిగతా 2వ పేజిలో..



## నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

- అజారుద్దీన్ కోసం ప్రత్యేకం
- రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

హైదరాబాద్త్తె,అక్టోబర్ 30 తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా

మిగతా 2వ పేజిలో..

# బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

➢ మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ నిర్ణయించింది. మైనార్టీకి అవకాశమిస్తే అడ్డుతగిలేలా విషం వెళ్లగక్కుతున్నారు. ఈసీ వద్ద ఆపాలని భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. గొప్ప క్రీడాకారుడికి మంత్రివర్గంలో అవకాశం వస్తుంటే అనైతికంగా అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మైనార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో కేబినెట్‌లో అవకాశం ఆలస్యమైంది. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా మైనార్టీలకు సంక్షేమానికి పాటుపడుతున్నాం. భాజపా ద్వంద్వ వైఖరిని ప్రజలు తెలుసుకోవాలి. ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో ఉపఎన్నిక వేళ భాజపా అభ్యర్థిని మంత్రిగా చేశారు. భాజపాకు రాజస్థాన్‌లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఉంటుందా అని పిసిసి చీఫ్ ప్రశ్నించారు. అజారుద్దీన్‌ను కేబినేట్‌లోకి తీసుకుంటే బిజెపికి వచ్చిన నొప్పి ఏంటని మంత్రి పొన్నం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లవి ద్వంద్వ నీతి అని ఎద్దేవాచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు పాయల్ శంకర్.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

➢ మొదటి పేజి తరువాయి

ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికో ఇన్చార్జీ అధికారిని నియమించాలని, ఇప్పుడున్న ఇన్చార్జీలు నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వేరే వాళ్లను నియమించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ ఐకేపీ సెంటర్ నుంచి ఏరోజుకారోజు సాయంత్రం రిపోర్టు తెప్పించుకోవాలని, రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అధికారులు, ఉద్యోగుల సెలవులు రద్దు చేసి అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాలకు ధాన్యం తడవకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి. విధానపరమైన నిర్ణయాలు అవసరమైతే వెంటనే సివిల్ సప్లయిస్ కమిషనర్, సీఎస్ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వరద తగ్గిన తర్వాత వ్యవసాయ, రెవిన్యూ విభాగం అధికారులు సంయుక్తంగా సర్వేలు చేసి నష్టపు అంచనాలు తయారు చేయాలని నివేదించారు. ఎంతటి విపత్తు వచ్చినా ప్రజలను ఆదుకునేందుకు జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలతో పాటు ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వెంటనే విద్యుత్తు పునరుద్ధరించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాలతో ఖమ్మం జిల్లాలో ఒక డీసీఎం వ్యాన్, డ్రైవర్ వాగులో కొట్టుకుపోవటం దురదృష్టకరమని సీఎం అన్నారు. అన్ని రోడ్లు,

రహదారులపై ఉన్న బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉంటే ఇలాంటి ఘటనలను నివారించవచ్చని సీఎం అన్నారు. రోడ్లు, రహదారులపైకి వరద నీళ్లు వచ్చే ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాలు అటువైపు వెళ్లకుండా పోలీసులు నిషేధాజ్ఞలు అమలు చేయాలన్నారు. స్థానిక సీఐ, రెవిన్యూ అధికారులు వాహనాలు అటువైపు వెళ్లకుండా రెండు వైపులా బారికేడ్లు పెట్టాలన్నారు. దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలని, కుంభ వృష్టి కురిసే సమయంలో ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానంగా వరి, పత్తి పంటకు నష్టం వాటిల్లిందని మంత్రులు, కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాతో పాటు, హుస్నాబాద్ నియోజకవర్గంలో వరద నష్టం ఎక్కువగా ఉందని అంచనాకు వచ్చారు. అన్ని చోట్ల వరి కోతలు మొదలయ్యాయని, అనుకోని ఉపద్రవం ఏది వచ్చినా రైతులకు ఆవేదన మిగులుస్తుందని సీఎం అన్నారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ కూడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీల్లో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని ఆదేశించారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

➢ మొదటి పేజి తరువాయి

పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు

## ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్..

➢ మొదటి పేజి తరువాయి

పరుగుల భారీ స్కోరు చేసింది. యువ ఓపెనర్ ఫొబె లిచ్‌ఫీల్డ్ (93 బంతుల్లో 119, 17 ఫోర్లు, 3 సిక్సులు) శతకంతో కదం తొక్కగా ఎల్లీస్ పెర్రీ (88 బంతుల్లో 77, 6 ఫోర్లు, 2 సిక్సులు), ఆష్లే గార్డ్‌నర్ (45 బంతుల్లో 63, 4 ఫోర్లు, 4 సిక్సులు) ఫిఫ్టీలతో రాణించారు. జెమీమాకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ టోర్నీలో భారత్.. నవంబర్ 2న ఇదే వేదికలో దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరులో తలపడనుంది. ఈ పోరులో ఎవరు గెలిచినా వరల్డ్ కప్‌లో అభిమానులు కొత్త విజేతను చూడబోతున్నారు.

**జెమీమా వీరోచితం :**

నిర్దేశిత భారీ లక్ష్యఛేదనలో భారత్‌కు మెరుగైన శుభారంభం దక్కలేదు. ప్రతీకా రావల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ఓపెనర్ షెఫాలీవర్మ(10) అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. మెగాటోర్నీలో సూపర్ ఫామ్‌మీదున్న స్మృతి మందనకు ఫస్ట్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన రోడ్రిగ్స్ జత కలిసింది. వీరిద్దరు ఆసీస్ బౌలింగ్‌ను నిలువరిసూ ఇన్నింగ్స్ ముందుకు నడిపించారు. గాడిలో పడిందనుకుంటున్న తరుణంలో గార్త్ బౌలింగ్‌లో బంతిని లెగ్‌సైడ్ ఆడబోయిన మందన..అనూహ్య రీతిలో ఔటైంది. 59 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయిన టీమ్‌ఇండియా ఇన్నింగ్స్ బాధ్యతను రోడ్రిగ్స్‌తో పాటు హర్మన్‌పీత్ భుజానేసుకున్నారు. వీరిద్దరు ఎక్కడా చెత్తషాట్లకు పోకుండా లక్ష్యాన్ని అంతకంతకూ కుదించే ప్రయత్నం చేశారు. ఇదే మెగాటోర్నీలో రెండుసార్లు డకౌట్ అయిన రోడ్రిగ్స్..సెమీస్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. ఆదిలో నెమ్మదిగా ఆడిన కౌర్.. అర్ధ సెంచరీ తర్వాత దూకుడు పెంచింది. మరో ఎండ్‌లో రోడ్రిగ్స్..అలనా కింగ్ బౌలింగ్‌లో కీపర్ హీలీ క్యాచ్ విడిచిపెట్టడంతో దక్కిన చాన్స్‌ను చక్కగా వాడుకుంది. లక్ష్యం దిశగా సాగుతున్న క్రమంలో సదర్లాండ్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన కౌర్.. గార్డ్‌నర్ సూపర్ క్యాచ్‌తో ఔటైంది. దీంతో మూడో వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత దీప్తిశర్మతో రోడ్రిగ్స్ జతకట్టింది. సెంచరీ పూర్తి చేసుకున్నా..సంబురాలు చేసుకోని రోడ్రిగ్స్ జట్టు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగింది. అయితే లేని పరుగు కోసం ప్రయత్నించిన దీప్తి రనౌట్ కాగా, రీచా ఘోష్ తనదైన దూకుడుతో ఆసీస్ బౌలర్లను మరింత ఒత్తిడిలోకి నెట్టింది. సదర్లాండ్ బౌలింగ్‌లో గార్త్ క్యాచ్‌తో రీచా నిష్క్రమించగా, ఆఖర్లో అమన్‌జ్యోత్(15 నాటౌట్)తో కలిసి రోడ్రిగ్స్‌ను జట్టును ఒడ్డుకు చేర్చింది.

**లిచ్‌ఫీల్డ్ మెరుపులు**

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌ను లిచ్‌ఫీల్డ్ ధాటిగా మొదలెట్టింది. క్రాంతి వేసిన రెండో ఓవర్లో రెండు బౌండరీలతో పరుగుల వేటను ప్రారంభించిన 22 ఏండ్ల ఈ ఆసీస్ అమ్మాయి.. తన ఇన్నింగ్స్ ఆసాంతం అదే దూకుడును కొనసాగించింది. ఆరో ఓవర్లో క్రాంతి.. హీలి (5)ని బౌల్డ్ చేసినా ఆ ఆనందం భారత్‌కు ఎంతోసేపు దక్కలేదు. లిచ్‌ఫీల్డ్ బౌండరీలతో భారత బౌలర్లను బెంబేలెత్తించింది. క్రాంతి 10వ ఓవర్లో మూడు బౌండరీలు బాదిన ఆమె.. చరణి బౌలింగ్‌లో మిడాఫ్ దిశగా ఫోర్ కొట్టి అర్ధ సెంచరీ సాధించింది. మరో ఎండ్‌లో పెర్రీ సైతం వేగంగా ఆడటంతో ఆసీస్ రన్‌రేట్ ఓవర్‌కు ఏడుకు తగ్గకుండా సాగింది.లిచ్‌ఫీల్డ్.. మిడాఫ్ మీదుగా బంతిని బౌండరీకి తరలించి వరల్డ్ కప్ కెరీర్‌లో తొలి శతకాన్ని నమోదుచేసింది. ఒకదశలో 400 వరకు చేస్తుందనుకున్న ఆసీస్‌ను కట్టడిచేయడంలో సఫలమయ్యారు. ఆఖర్లో గార్డ్‌నర్ వీరవిహారం చేయడంతో ఆస్ట్రేలియా.. ప్రత్యర్థి ఎదుట భారీ లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

# నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సిఎం పర్యటన

➢ మొదటి పేజి తరువాయి

చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఎ÷-లో, అవుట్ ఎ÷-లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

- మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి
- అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే
- ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు

హైదరాబాద్,అక్టోబర్30 జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు.

## నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

➢ మొదటి పేజి తరువాయి

అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.

## మోత్కుపల్లి వరదల్లో తప్పిపోయిన జంట.!

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్.**



హుస్నాబాద్/సిద్దిపేట అక్టోబర్ 30(అక్షరం న్యూస్)

హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం మోత్కపల్లి వాగులో భార్యా భర్తలు ఇద్దరూ కొట్టుకపోయినా స్థలాన్ని గురువారం రోజున పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రెస్క్యూ టీం అధికారులకు గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ ను సందర్శించిన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షానికి కొట్టుకుపోయిన ధాన్యం,పై నుండి వచ్చిన వరద తో నీటిలో మునిగిన మార్కెట్ యార్డులో ఉన్న వరి ధాన్యంను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు. మరియు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్, పోలీస్ క్వార్టర్స్ ను సందర్శించి తుఫాన్ కారణంగా వచ్చిన వరదను పరిశీలించారు. ఎలాంటి పోలీస్ స్టేషన్లో ఎలాంటి ఇబ్బంది జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో పరిసర ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఏరియల్ సర్వే ఉన్నందున అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసీపి సదానందం, సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



- మంత్రి పొన్నం ప్రభాకర్
- నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయాలని ఆదేశం
- ఇందుర్తి కోహెడ మధ్య హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేస్తాం

కరీంనగర్ /చిగురు మామిడి/అక్టోబర్ 30 (అక్షరం న్యూస్) భారీ వర్షాలతో నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడొద్దని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.చిగురుమామిడి మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు.చిగురుమామిడి నుండి వస్తున్న వరద ప్రభావంతో సీతారాంపూర్ చౌరస్తా నుండి గ్రామం లోపల వరకు దెబ్బతిన్న రోడ్డును,కూలిన విద్యుత్ స్తంభాలు,దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. వరద ప్రభావంతో వరి పొలాల్లోకి పూర్తిక ఇసుక మేటలు వేయడంతో తీవ్రంగా నష్టపోయరాని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఇందుర్తి కోహెడ మధ్య లోలెవెల్ బ్రిడ్జిపై నుండి వరద వెళ్తుండటంతో దానిని పరిశీలించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే,సీపీ గౌస్ ఆలం,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు,అధికారులు మంత్రితో పరిశీలించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఇందుర్తి లో లెవెల్ బ్రిడ్జి లో పై నుండి వరద ఉధృతంగా ప్రవహిస్తుందని,ఇది ఈ సంవత్సరంలో మూడు సార్లు ఇలా పై నుండి వరద పోతుందన్నారు.ఇందుర్తి నుండి కోహెడ వెళ్ళే ఈరోడ్డు లో బ్రిడ్జి పై నుండి వరద వెళ్ళడం వల్ల రాకపోకలు ఇబ్బందులు కలుగుతున్నాయి.ఇందుర్తి కోహెడ మధ్య హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేస్తామన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పర్యటనకు ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చినప్పుడు ఈ బ్రిడ్జిపై రిప్రజెంటేషన్ ఇస్తామన్నారు.ఇది కరీంనగర్ జిల్లా సిద్దిపేట జిల్లా మధ్య ఉన్న లింక్ రోడ్డు,వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు,నష్టపోయిన పంటలను మొత్తం రికార్డ్ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.కరీంనగర్ జిల్లాకి సంబంధించి రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు.



## పొట్యాల గ్రామంలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన మనాలి ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ గురువారం అంతర్గం మండలంలోని పొట్యాల గ్రామంలో పర్యటించారు. రెండు రోజులుగా
కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన పంటలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా, రైతులకు ఎల్లప్పుడూ అండగా రాజ్ ఠాకూర్ ఉంటారని హామీ ఇచ్చారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని మనాలి రాజ్ ఠాకూర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీటి?? బాలరాజు సుధాకర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ కు ప్రచారం చేసిన రామగుండం ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పరిధిలోని సోమాజిగూడ డివిజన్ 288,291 బూత్ లో గురువారం రామగుండం ఎమ్మెల్యే మక్కా గ్ వర్షంలో స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై ఉన్న చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లని కోరారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షలును నెరవేర్చగల శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఓటర్లు ఇళ్లలో ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పరిసర ప్రాంతాల్లోని మహిళలకు ఎన్టిపిసి మూడు నెలల ఉచిత కుట్టు శిక్షణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్‌టిపిసి సి ఎస్ ఆర్ సిడి విభాగం ఆధ్వర్యంలో, దీప్తి మహిళా సమితి సహకారంతో న్టీపీసీ పరిసర గ్రామాల మహిళలకు ప్రత్యేక ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు.
ఈ మూడు నెలల వ్యవధి గల శిక్షణా కార్యక్రమం సాయి సేవ సమితి వద్ద ఉన్న ఓకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించబడనుంది. మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు.
అర్హత: 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు పాల్గొనవచ్చు.
వ్యవధి: 3 నెలలు
దరఖాస్తు చివరి తేదీ: నవంబర్ 7, 2025
ఆసక్తి గల మహిళలు తమ ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. మొత్తం 50 మంది మహిళలకు మాత్రమే ఈ అవకాశం లభించనుంది.
రిజిస్ట్రేషన్ %ఁ% వివరాల కోసం సంప్రదించవలసిన వారు:
?? జి. కార్తీక్ %– 8106044670
??% చిలుముల శంకర్ %– 9794180335
%"స్వయం ఉపాధి దిశగా మహిళలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమం చేపడుతున్నాము" అని దీప్తి మహిళా సమితి ప్రతినిధులు తెలిపారు.

## రామగుండం ఫెర్టిలైజర్స్ కెమికల్ పరిశ్రమలో పారిశ్రామిక సంబంధాలు మెరుగుపడాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఆర్ఎఫ్‌సీఎల్‌లో కార్మికుల హక్కులను కాపాడుతూ పారిశ్రామిక శాంతి నెలకొల్పాల్సిన అవసరం ఉందని టీయూసీఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, ఆర్ఎఫ్‌సీఎల్ అధ్యక్షుడు ఇనుగాల రాజేశ్వర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఎన్నో సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఎఫ్‌సీఐ స్థానంలో ఏర్పడిన ఆర్ఎఫ్‌సీఎల్ ప్రస్తుతం క్షీణ స్థితిలో ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలో ఒకప్పుడు వేలాది మంది కార్మికులు పనిచేసినప్పటికీ, ఇప్పుడు కేవలం కొన్ని వందల మంది మాత్రమే కొనసాగుతున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా నియంతృత్వ ధోరణిలో వ్యవహరించడం పారిశ్రామిక శాంతికి విఘాతం కలిగిస్తోందని అన్నారు. ఇటీవలి కాలంలో తరచుగా ఉత్పత్తి అంతరాయం, సాంకేతిక లోపాలు, కార్మిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వంటి అంశాలు సంస్థ స్థాయిని దెబ్బతీస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, వేతనాలు, భద్రతా చర్యల విషయంలో యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. "ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థను కాపాడటం మనందరి బాధ్యత. అన్ని సంఘాలు ఐక్యంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేయాలి," అని ముగ్గురు నాయకులు పిలుపునిచ్చారు.

# శిథిలావస్థకు చేరిన జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం బస్టాండ్

- బిల్డింగ్ స్థానంలో కొత్త భవనం నిర్మించాలి -బస్ స్టాండ్ వద్ద సీపీఎం ధర్నా- నాయకుల అరెస్ట్
- సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం
- బస్ స్టాండ్ అభివృద్ధికి సింగరేణి కేటాయించిన నిధులు ఏమయ్యాయి సిపిఎం టౌన్ కార్యదర్శి : లిక్కి బాలరాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 29**

/ అక్షరం న్యూస్‌బీ శిథిలావస్థకు చేరిన పాత బస్టాండు స్థానంలో కొత్త బస్టాండ్ భవనాన్ని నిర్మించాలని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండ్ శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉందనీ, దీనివలన బస్టాండ్ లో పనిచేసే సిబ్బంది మరియు ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తె భవనం కురుస్తుందనీ, పై కప్పు పెచ్చులు ఊడిపోతున్నాయని, గోడలు బీటలు వారుతున్నాయని అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శిథిలావస్థకు చేరిన పాత భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం నుండి గ్రామాలకు బస్ సౌకర్యాలు లేవని, గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం వలన దొంగల బెడద ఎక్కువైపోయిందనీ దీనివలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ అభివృద్ధి కొరకు సింగరేణి సంస్థ కేటాయించిన పద్నాలుగు కోట్ల రూపాయలు ఎందుకు



ఖర్చు పెట్టలేదని ప్రశ్నించారు. బస్టాండ్ అభివృద్ధి కొరకు కేటాయించిన నిధులు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని, జిల్లా కేంద్ర బస్ స్టాండ్ గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రాఫిక్ ఇంచార్జ్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు ధర్నా వద్దకు వచ్చి నాయకులను అరెస్ట్ చేసి ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ కి తరలించారు. సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ,టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, నాయకులు వై వెంకటేశ్వరరావు, జి రాజారావు, అభిమన్యు, జలాల్, సతీష్ ,సలీం, రాములు, సంధ్య, రఘు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిన్న కురిసిన వర్షం కారణంగా నెలకొరిగిన పొలలు

## నష్టపోయిన రైతులను తక్షణ ప్రభుత్వం ఆదుకోవాలి
## మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 30/అక్షరం న్యూస్**

:–తుఫాను ప్రభావంతో చేతికి అందిన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి పరిహారం చెల్లించి ఆదుకోవాలి మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. విత్తనాల దగ్గర నుంచి ఎరువుల వరకు అనేక విధాలుగా రైతులు ఈ ప్రభుత్వంలో కష్టాలు ఎదుర్కొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట మరికొద్ది రోజుల్లో కోత దశకు వస్తున్న నేపథ్యంలో ఈ తుపాను కారణంగా నియోజకవర్గంలో అనేకచోట్ల వరిచేను నీలమట్టం కావడం రైతులు పార్టీ నాయకుల ద్వారా తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల నాయకులతో కలిసి కేసముద్రం మండలం ధనసరి గ్రామంలో నీలమట్టమైన వరి పంటను ఆయన పరిశీలించారు తక్షణమే సంబంధిత అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసి బాధిత రైతులకు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బానోతు వెంకన్న నాయక్, బిర్రు వెంకన్న, బానోత్ శ్రీను నాయక్, బండారు గోపి, వంగల అశోక్, భానోత్ భీమన్న, గణేష్,బాధవత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పంట క్షేత్రాలు పరిశీలన

**మహబూబాబాద్/కేసముద్రం/అక్టోబర్ 30/అక్షరం న్యూస్:–**

మొంథా తుఫాన్ కారణంగా అధిక వర్షాలతో చెరువు మతళ్ళు పొంగి అడ్డం పడినటువంటి వరి పంట క్షేత్రాలను కేసముద్రం, ధనసరి మరియు ఇతర గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి పంట క్షేత్రాలను సందర్శించి,రైతులకు పలు మేలైన యాజమాన్య సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.వారు మాట్లాడుతూ కోతకు వచ్చిన వరి పంట ఎక్కడైనా నేలకొరిగిన, నీళ్లలో అడ్డం పడి ఉన్న, రైతులు ఐదు ఆరు వరి దుబ్బులకు కలిపి పైకి లేపి, వరి కోనలకు జుట్లను కట్టినట్లయితే, వరి పంటను కాపాడుకోవచ్చు అని, గింజలు మొలక రాకుండా ఉంటుందని,
అదేవిధంగా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పై పాటుగా పిచికారి చేసినట్లయితే కోతకు వచ్చి అడ్డం పడిన వరి పంటలో మొలక రాకుండా, గింజ రంగు మారకుండా ఉంటుందని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ, తుఫాను నుంచి వరి, పత్తి మొక్కజొన్న, మిరప పంటలను కాపాడుకునే విషయంలో రైతులకు పలు మేలైన యాజమాన్య సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది.



# శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలకు వేళాయా..!

## చాంద్ పాషా కు వినతి పత్రం ఇచ్చిన కాలనీ సభ్యులు

**కొండాపూర్ డివిజన్ అక్టోబర్ 30:**



శ్రీరామ్నగర్ కాలనీ (ఏ బ్లాక్) వెల్పర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కాలపరిమితి 06/10/2025 ముగిసినందున నూతన అధ్యక్షుని ఎన్నుకోవడానికి ఎన్నికలు నిర్వహించాలని శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు గౌరవ అధ్యక్షులు చాంద్ పాషా కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షుని కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించి కాలనీ సంక్షేమం కొరకు కొత్త అధ్యక్షుని ఎన్నుకోవాలని ఈ మేరకు తెలిపారు. ప్రస్తుతం ఉన్న కమిటీ తో మాట్లాడి కాలనీవాసులకు తెలుపుతామని షేక్ చాంద్ పాషా అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో శ్రీరామ్ నగర్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ బలరాం యాదవ్, అవదీష్ నారాయణ, డాక్టర్ మల్లేష్, రమేష్ యాదవ్, రాజమోహన్రావు, కృష్ణ యాదవ్, వెంకటేశ్వర్లు, నాగరాజ్ యాదవ్, హనుమంత రెడ్డి, రేపల్లె అశోక్, దామోదర్ రావు, వెంకట్రామయ్య, నరసింహ, దుగ్గినేని మల్లేశ్వరరావు, వెంకటేశ్వర్లు, జైపాల్ రెడ్డి, స్టీల్ మల్లేష్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ చివరి వరకు పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-30 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లాలో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులు డిసెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల అభివృద్ధి పనులను ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం ల నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈ.ఈ. పి. ఆర్.గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చిర్రా యాకంతం గౌడ్ కు మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తరుపున సన్మానం



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 30/అక్షరం న్యూస్ :-**

మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ కేసముద్రంలోని వివేకవర్ధిని విద్యా సంస్థల అధిపతి చిర్ర యాకాంతం గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించింది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయనను మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ సత్కరించింది.యూనియన్ అధ్యక్షుడు గండు మురళి మాట్లాడుతూ ఎల్లవేళల మాకు మా యూనియన్కు మా ఉపాధ్యాయులకు అండగా ఉండాలని వారి సమస్యలను మీ సమస్యలుగా భావించి పరిష్కరించాలని కోరారు ఈ సమావేశంలో మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చేపూరి రవి, ఉపాధ్యక్షులు సొల్లేటి వెంకన్న మరియు బోధు ప్రవీణ్, కోశాధికారి మాశెట్టి రాంబాబు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు వినోద్ మరియు రఘు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమీక్షా



**మద్నూర్ /అక్టోబర్ 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి మరియు అన్ని శాఖల అధికారులతో సుధీర్ఘ చర్చల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులు,సమస్యలు మరియు పేదలకు అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు.పనులు వేగవంతం చేయాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు.ముఖ్యంగా ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నది తన ఆశయం అని, దానికి అధికారులు అందరూ సహకరించి నిబద్ధతో పనిచేయాలని కోరారు.నియోజకవర్గంలో విద్యా, వైద్య వ్యవస్థలను మెరుగుపర్చాలని,దానికి అనుగుణంగా భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో రాజీపడబోమని తెలిపారు. జిల్లా అధికార యంత్రంగం ఎమ్మెల్యే సూచినటువంటి సలహాలు, సూచనలను తప్పకుండ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## గూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం




**ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 30 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలో నీ గూడెం గ్రామ ఎస్సీ కాలనీ లో గురువారం పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ జిపిఓ సదయ్య ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారుఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సోదరి భావం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు రెండు గ్లాసుల పద్ధతిని నివారించడం ఎస్సీలను దేవాలయంలోనికి ప్రవేశించడం అదేవిధంగా అంటరానితనం నిర్మూలించడంతోపాటు విందులకు వినోదాల తారతమ్యాలు లేకుండా నిర్వహించుకోవడం కోసం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని అన్నారు చివరి వారం దళితవాడలో సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని అదేవిధంగా ఎస్సీ ఎస్టి నిధులు సరియైన లబ్దిదారులకు అందుతున్నా లేదా అనేది తెలుసుకోవడం కోసమే దళితవాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అదేవిధంగా అందరికీ సమానత్వం కలిగించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా బాల కార్మికుల నియంత్రణ అరికట్టాలని సూచించారు ఏదైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్. జిపిఓ సదయ్య తోపాటు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు యువకులు పాల్గొన్నారు

# పది సంవత్సరాల నిరీక్షణకు ముగింపు

**విజ్జన్న కృషితో పెద్దపల్లి సుందరంగా మారుతోంది**
**రూ.62.23 కోట్ల నిధులు మంజూరు పట్టణ అభివృద్ధికి నూతన శకం ప్రారంభం**
**విజ్జన్న మాటల మనిషి కాదు, చేతల మనిషి అని కాంగ్రెస్ నాయకుల ప్రశంస**
**నిధులతో ఎనిమిది ప్యాకేజీల్లో అభివృద్ధి పనులు ప్రారంభం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయరమణ రావు ధన్యవాదాలు**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 30 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ అభివృద్ధి దిశగా మరో మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 732 ద్వారా పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో రూ.62 కోట్లు 23 లక్షల నిధులు మంజూరు చేయడం హర్షణీయమని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకత్వం ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ నిధులతో ఎనిమిది ప్యాకేజీలుగా అభివృద్ధి పనులు చేపడతారని తెలిపారు. దీంతో పెద్దపల్లి పట్టణం మరింత సుందరంగా, ఆధునిక సదుపాయాలతో మారిపోతుందని చెప్పారు.గత పది సంవత్సరాలు అభివృద్ధి నుంచి దూరంగా ఉన్న పెద్దపల్లి పట్టణం, గౌరవ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారి కృషి ఫలితంగా మళ్లీ చైతన్యం సంతరించుకుంటోందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకున్న విజ్జన్న మాటల మనిషి కాదు చేతల మనిషి అని ప్రశంసించారు.అభివృద్ధి నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8న కల్వల లో జరుగు అమరవీరుల స్థూపం వద్ద జరుగు జెండా ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి.

**శివారపు శ్రీధర్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పిలుపు.**




**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 30/అక్షరం న్యూస్**

-నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం ఇనుగుర్తి సంయుక్త మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం బొమ్మగాని వెంకన్న అధ్యక్షతన జరిగిన సమా వేశంలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ హాజరై మాట్లాడుతూ నవంబర్ 8న కల్వల నిర్వహించే కామ్రేడ్ ఏదునూరి వెంకన్న, కుమార్, సుజాత,చిదిరాల రామస్వామిల సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం సాయుధ ప్రతిఘటన పోరాటమే సరైన మార్గం అని నమ్మి అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో భాగస్వాములై ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సామాన్య పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలను చేసి విప్లవోద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ నవంబర్ 8న కల్వల గ్రామంలో ఏదునూరి వెంకన్న స్తూపం వద్ద నిర్వహిస్తున్న సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.9వ తేదీన ధన్నసరిలో కామ్రేడ్ బొమ్మనయిన అనసూయ, జక్కుల కొమురయ్య, కటకం సత్యనారాయణ ఉప్పరపల్లిలో, ఆవుల మల్లయ్య, అర్పణ పల్లిలో ఎలా రామన్న, ఇనుగుర్తిలో వల్లాల వెంకన్న సంస్మరణ సభల వారోత్సవాల సందర్భంగా జండా ఆవిష్కరణలు ఉంటాయి అని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కొట్టం అంజయ్య, సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, అన్నారపు హనుమంతు, బొమ్మగాని వెంకన్న, పిన్నోజు చంద్రమౌళి, రామడుగు శ్యామల, మునుగంటి సుధాకర్, జల్లె సైదులు, హమాలి యూనియన్ నాయకులు ఆంగోత్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాను బాధిత రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 30/అక్షరం న్యూస్ :-**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొంథా తుఫాను అతలాకుతలం చేసిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కేసముద్రం లో జరిగిన కార్యకమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిచ్చారు. జిల్లాలోని మూడున్నర లక్షల ఎకరాలకు పైగా సాగు చేయబడిన వరి, మొక్కజొన్న, పత్తి పంటలు సగానికి పైగా దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లా లోని ఒకేరోజు,మున్నేరు, అకేరు, పదుల కొద్దీ చిన్నాచితకా వాగులు పొంగి పంటపొలాలను ముంచెత్తాయి.వేల ఎకరాలు పంటలు నీట మునిగి చేతికి రాకుండా పోయాయయని ఆవేదన వ్యక్తం చేశారు.కళ్ళాల్లో ఆరబెట్టుకున్న మొక్కజొన్నలు, పత్తి, వరి,తడిసి ముద్దయ్యాయని అన్నారు. చెరువులు, కుంటలు గండ్లు పడి పంట పొలాలు కొట్టుకుపోయి ఇసుకమేటలు పెట్టాయని, రోడ్లు రహదారులు ధ్వంసం అయ్యాయని, ఇండ్లు, చెట్లు కూలి జిల్లా లో ఇద్దరు మరణించారని వారికి 25లక్షలు ప్రభుత్వ సహాయం చేయాలని అన్నారు. పశువులు, కోళ్ళు మృత్యువాత పడ్డాయని. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలను చేపట్టి నష్ట పోయిన వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెగిపోయిన కుంటలను, రోడ్లను యుద్ధ ప్రాతిపదికపై రిపేరు చేయించాలని లేదంటే ఆందోళన చేస్తామని అన్నారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏ ఐ యు కె ఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల కట్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వం హడావిడి, సర్వేలతో కాలయాపన చేయకుండా తగిన ప్రణాళికతో నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారులు పంటల స్థానిక ప్రాతిపరికల సర్వేలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పెరుమల జానకి రాములు, పి వై ఎల్ జిల్లా నాయకులు జంపాల రాంప్రసాద్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు మహేష్, తోపాటు సోమయ్య తదితరులు సమావేశంలో పాల్గొన్నరు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి భాస్కర్





**ఓదెల అక్టోబర్ 30(అక్షరం న్యూస్ :-**

బుధవారం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు మరియు వరి ధాన్యాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి భాస్కర్ ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వలన బుధవారం భారీగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండలం లో సాగు చేస్తున్న వివిధ పంటలు పరిశీలించడం జరిగిందని తుఫాన్ ప్రభావం వల్ల పంట నష్టాన్ని అంచనా వేస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారువరి పంట పై జాగ్రత్తలుపొలం మడిలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపించాలి. ఈదురు గాలుల తో కింద పడిన వరిని కట్టలు గా కట్టి మడి లో గాలి ఆడే విధంగా చూసుకోవాలి. కోత కి వచ్చిన పంట తెగుళ్ల నివారణకు కార్బెండిజం అనే శిలీంద్ర నాశిని మందును పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా ప్రాపికోనజోల్ అనే మందు పిచికారి చేయడం వలన వరి లో వచ్చే తెగుళ్లు నివారించడం తో పాటు గింజ రంగు మారకుండా ఉంటుంది. కోత కి వచ్చిన పంట లో ఉప్పు ద్రావణం పిచికారి చేయడం వలన గింజ మొలక్కెంతకుండా ఉంటుంది. అన్నారు అదేవిధంగాపత్తి: పంటపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పత్తి పొలం లో నీరు నీ బయటకి పంపించాలి. మొక్కలు ఎండలో ఆరిన తరువాత పత్తి తీయాడం వలన నాణ్యమైన పత్తి వస్తుంది. అని తెలిపారుమరింత సమాచారం కొరకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలి అని సూచించారు.

# మొంతా తుపాన్ తో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**తెలంగాణ రైతు సంఘం( ఏఐకేఎస్ ) రాష్ట్ర కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు.**



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 30/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం విలేజి పరిధిలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తీవ్ర తుఫాను ప్రభావంతో నీట మునిగి వరదకు కొట్టుకుపోయిన పొలాలను సందర్శించి మాట్లాడుతూ యూరియా కొరత, కోతుల బెడద, చీడపీడలను అధిగమించడానికి అప్పులు తెచ్చి అష్ట కష్టాలు పడి సాగుచేసిన వరి పంట కోత దశలో ఉండగా తుఫాను వరదలతో నీట మునిగి, బురద పాలు అయిందన్నారు.తీవ్రంగా నష్టపోయిన వారి పొలాలను రెవిన్యూఅధికారులు, వ్యవసాయ శాఖ సర్వేలు నిర్వహించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి వరి పంటకు 50,000, పత్తికి 30,000 నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు, నీరుటి జలంధర్, ఎండి పాషా, బండారు చిన్న యాదగిరి, సోమరపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు

## ప్రైవేట్ లో విక్రయాల్లో అందుబాటులో ఉంచాలని ఎంసిపిఐ డిమాండ్.

## ఒక్కో బస్తా యూరియాకు టోకెన్ల హడావిడి పొరుగు జిల్లాల్లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్న రైతులు.



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 30/అక్షరం న్యూస్ :-**
మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని ఎంసిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. కేసముద్రం మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని రైతులు యూరియా కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం అరకొరగా టోకెన్లు జారీ చేస్తూ ఒక్కో రైతుకు ఒక్క బస్తా యూరియా మాత్రమే సరఫరా చేయడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పొరుగు జిల్లాలైన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం, తోపనపల్లి ప్రాంతాల్లో మాత్రం ప్రైవేటు ఫర్టిలైజర్ షాపుల్లో యూరియా లభిస్తోందని చెప్పారు.దీంతో కేసముద్రం మండల రైతులు అక్కడికి వెళ్లి అధిక ధరలకు యూరియా కొనుగోలు చేసుకుని తీసుకువస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ గిడ్డంగులతో పాటు ప్రైవేటు ఫర్టిలైజర్ డీలర్ల వద్ద యూరియాను అందుబాటులో ఉంచాలని మరిపెల్లి మొగిలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రైతు ఆందోళనలు ఉధృతం అవుతాయని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ నాయకులు జాటోతు బిచ్చ నాయక్, ఇరుప ప్రియాంక, ఉల్లి ప్రతాప్, సపావత్ లింబానాయక్, వాంకుడోత్ మొగిలి, కందుకూరి రమేష్, వాంకుడోత్ సుగుణ, వాంకుడోత్ శ్రీను, తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

**ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ కమిషనర్**



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 30 అక్షరం న్యూస్**
పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పై ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక శ్రద్ధతో 62 కోట్ల 23 లక్షల నిధులు మంజూరు కొరకు చొరవ చూపారని. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకి ధన్యవాదములు తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఈ సందర్భంగా గురువారం రోజున ఎమ్మెల్యే విజయరామరాజు కలిసి శాలువతో శాత్కరించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాతూతూ పెద్దపల్లి పట్టణంలో పట్టణ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పురపాలక శాఖ మంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి యుఐడిఎఫ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా 62 కోట్ల 23 లక్షల రూపాయలు నిధులు మంజూరు చెయ్యడం జరిగింది అని ఇట్టి నిధులతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వార్డులో అభివృద్ధి మరియు మౌలిక వసతులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు ఇట్టి నిధులు మంజూరు చెయ్యడం లో సహకరించిన ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి. ఎమ్మెల్యే విజయరమణారావుకు. కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఐఏఎస్ శ్రీదేవి కి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకి, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ పెద్దపల్లి పురపాలక సంఘం మరియు పట్టణ ప్రజల తరుపున మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# మొంతా తుఫాన్ తో నష్టపోయిన వరి,పత్తి పంటలకు పరిహారం చెల్లించాలి

**– గోడిశాల వెంకన్న సిపిఎం మండల కార్యదర్శి**



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 30/అక్షరం న్యూస్ :-**
తాళ్లపూస పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వరి,పత్తిపంట పొలాలను పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా గొడిశాల వెంకన్న మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటలు కోత దశలో ఉండగా తుఫాన్ తో, నీట మునిగి, నేలకొరిగి పొలాలు నష్టపోయిన రైతులకు ఎగరాకు 50,000 నష్టపరిహారం, పత్తి చేనుకు ఎగరక 30000 రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మాదా శ్రీనివాస్ గౌడ్, తులసి మొగ్గ శేఖర్,చిక్కుడు శంకర్,రమేష్,తులసి మొగ్గ వెంకన్న,మయ్య మహేందర్, వల్లపు వెంకన్న, పొన్నాల ఉపేందర్,గౌండ్ల రాములు,తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు**
**రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 30 అక్షరం న్యూస్**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనజలి లతో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సుల్తానాబాద్, పెద్దపల్లి, బసంత్ నగర్, ఎన్.టి.పిసి, గోదావరిఖని 1 టౌన్ లో అధికంగా ప్రమాదాలు జరిగే 28 హాట్ స్పాట్ లను గుర్తించి 27 లక్షలతో ఎల్.ఈ.డి. హై మాస్ లైట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బసంత్ నగర్ లో మరో 2 చోట్ల 5 లక్షల రూపాయలతో హై మాస్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని పట్టణంలో 15 లక్షల ఖర్చుతో నూతన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రోడ్డు పై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన మేర స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు పై పశువులు విడిచిపెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ 10 వేల రూపాయల జరిమానా విధించాలని, పశువులను గోశాలలకు తరలించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హెచ్.కే.ఆర్ సిబ్బంది మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్దపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మేర రొడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. రొడ్డు విస్తరణ సజావుగా జరిగేలా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుని సంబంధిత వీధి వ్యాపారులను ఒప్పించాలని అన్నారు. డివైడర్ లను పరిశీలించి అక్కడ ప్రమాదాల జర్గకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

రామగుండం నగరంలో అవసరమైన చోట సిసి కేమేరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం జరిగిన ప్రమాదాలపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రోడ్డు స్ట్రిప్స్ , రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. టౌన్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం యూ టర్న్ ల పై సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. హిట్ అండ్ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదనలు త్వరగా పంపాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలోని రహదారి పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి , సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చర్యలు

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -గ్రామాల్లో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలి**
**ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-30 అక్షరం న్యూస్**
జిల్లాలోని అనాథ , పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ, పాక్షిక అనాథ పిల్లలను పూర్తి స్థాయిలో గుర్తించాలని అన్నారు. పిల్లల తల్లి తండ్రుల పేరు మీద ఏవైనా ఆస్తులు ఉంటే అన్యాక్రాంతం కాకుండా పిల్లలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథలు, పాక్షిక అనాథలను గుర్తించి వారికి విద్య అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ నుంచి వచ్చే అనాథ, పాక్షిక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కేజీబీవీ లల, గురుకులాలో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.చదువు ముగిసిన అనాథ పిల్లలు ఏం చేస్తున్నారు అనే అంశం ట్రాక్ చేయాలని అన్నారు. అనాథ పిల్లలు ఎవరికైనా ఏ.టీ.సీ. కోర్సులలో ఆసక్తి ఉంటే నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు వచ్చే ప్రతి ఫిర్యాదు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. పోక్సో కేసులకు సంబంధించి పరిహారం ఫైల్ మన వద్ద పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. బాల సదనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత స్నాక్స్ అందించడం, ఎంగేజ్ చేయడం వంటి ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. బాలసదనం లో పిల్లలకు మంచి ఆహారం మేన్యూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. బాల సదనంలో పిల్లలు ఎవరు కింద నిద్రపోకుండా బెడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ లో మంజూరు చేసిన బాల సదనం పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడ పనులు ఆలస్యం కాకుండా నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా పిల్లలు భిక్షాటన చేస్తూ కనిపించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్, దేవాలయాలు, బస్టాండ్, జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో రెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలని, అనాథ పిల్లలు, పాక్షిక అనాథ పిల్లల, బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు. ఆడపిల్ల పుడుతుంది అనే కారణంతో జరిగే అబార్షన్ లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-30 అక్షరం న్యూస్**
వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి వైద్య కోర్సును ఎంపిక చేసుకుని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో రామగుండం సింగరేణి వైద్య కళాశాల వద్ద మెరుగైన వసతులు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సింగరేణి వైద్య కళాశాలలో కమిట్మెంట్ తో పని చేసే ఫ్యాకల్టీ అందుబాటులో ఉందని ఇక్కడ విద్యార్థులకు మంచి టీచింగ్ అందుతుందని అన్నారు. వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. గత 2.5 సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్ కోట్ సర్మనీ లో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారు.సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 4 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాల గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని, అనేక సార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. నరేందర్, డా. లావణ్య, డా. ప్రదీప్ చంద్ర,డా. భాను లక్ష్మీ,డా. ఫరీద్,డా. అనూష,డా. రాజు,డా. శిరీష , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలపై 30,000 సబ్సిడీ.. ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం!



ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన తర్వాత వాహనాల కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తున్నాయి. ఇక ద్విచక్ర వాహనాలలో కూడా చాలా ఎలక్ట్రిక్‌వి వచ్చాయి. అయితే ఓ ప్రభుత్వం ఎలక్ట్రిక్ ద్విచక్ర వానాలపై ఏకంగా రూ.30,000 వరకు సబ్సిడీ అందించేందుకు నిర్ణయించింది.. ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్ సబ్సిడీని రూ20,000 నుండి రూ.30,000 కు పెంచాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఒడిశా ప్రభుత్వం తన కొత్త డ్రాఫ్ట్ %జుఎ% పాలసీ 2025 లో ఈ నిబంధనను చేర్చింది. ఇది పరిశ్రమ వ్యక్తుల నుండి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు అమలు చేయనుంది. పాలసీ 2025 ప్రకారం.. ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల రిజిస్ట్రేషన్‌పై ప్రతి %ఎౌష్ట్ర% బ్యాటరీ సామర్థ్యానికి రూ.5,000 ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. ఈ సబ్సిడీ గరిష్ట పరిమితి రూ.30,000. గతంలో ఈ గరిష్ట సబ్సిడీ రూ.20,000. ఈ పెరుగుదల రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ పెరుగుతుందని ఒడిశా ప్రభుత్వం భావిస్తోంది.

మీడియా నివేదికల ప్రకారం.. ఇప్పుడు అధిక బ్యాటరీ సామర్థ్యం కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లు, ద్విచక్ర వాహనాలు మార్కెట్లోకి వచ్చాయని, అందువల్ల ప్రభుత్వం సబ్సిడీ మొత్తాన్ని తదనుగుణంగా పెంచాలని నిర్ణయించిందని ఒక ప్రభుత్వ అధికారి తెలిపారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఒడిశా ప్రభుత్వం బ్యాటరీతో నడిచే మూడు చక్రాల వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, టాక్సీలు, ట్రక్కులు, బస్సులకు కూడా సబ్సిడీని అందిస్తుంది. 2030 వరకు అమలులో ఉండే ప్రతిపాదిత %జుఎ% పాలసీ 2025 ప్రకారం.. ఒడిశా ప్రభుత్వం నాలుగు చక్రాల తేలికపాటి మోటారు వాహనాలు (రవాణా) లేదా టాక్సీలకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని రూ.1.50 లక్షల నుండి రూ.2 లక్షలకు పెంచుతుందని అధికారి తెలిపారు. విద్యుత్ బస్సుల రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వం రూ. 20 లక్షల ప్రోత్సాహకాన్ని కూడా ఇస్తుందని ఆయన చెప్పారు.పాలసీ డాక్యుమెంట్ ప్రకారం.. ఒడిశాలో శాశ్వత నివాసితులుగా ఉన్నవారికి ఈ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. ప్రతి లబ్ధిదారుడు ప్రతి ఎలక్ట్రిక్ వాహన విభాగాన్ని ఒక్కసారి మాత్రమే కొనుగోలు చేసినందుకు ప్రోత్సాహకాన్ని పొందవచ్చు. ఈ విభాగంలో పరిశోధన, అభివృద్ధికార్యకలాపాలకు నిధులు సమకూర్చడానికి ముసాయిదా విధానం రూ.15 కోట్ల ప్రత్యేక నిధిని కూడా ప్రతిపాదిస్తుంది.సెప్టెంబర్ 2021లో అమల్లోకి వచ్చిన ఒడిశా ఎలక్ట్రిక్ పాలసీ 2021 రాబోయే నాలుగు సంవత్సరాలలో 20% కొత్త రిజిస్ట్రేషన్లకు ఎలక్ట్రిక్ వాహనాలు దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ లక్ష్యాన్ని సాధించలేకపోయారు. ఈ కాలంలో ఆ శాతం కేవలం 9% మాత్రమే. అందువల్ల ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. 2030 నాటికి 50% ఎలక్ట్రిక్ వాహనాలను కొత్త రిజిస్ట్రేషన్లలో కలిగి ఉండాలని రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## కోరుకున్నచోటే ఆధార్ సెంటర్లు! పోస్టాఫీస్ కొత్త ప్లాన్ సూపర్!




హైదరాబాద్ లోని మలక్ పేట, నాంపల్లి వాసులకు గుడ్ న్యూ్స్.. ఇకపై ఆధార్ అప్ డేట్, నమోదు వంటి సేవల కోసం ఎక్కడికి వెళ్లే పని లేదు. పోస్టాఫీస్ స్టాఫ్ మీ స్ట్రీట్ కే వచ్చి ఆధార్ సేవలు అందిస్తారు. అంతేకాదు అప్లై చేసుకున్న చోట సెంటర్లు ఏర్పాటు చేస్తారు. మరిన్ని వివరాలు మీ కోసం.. దేశవ్యాప్తంగా ఆధార్ అప్ డేట్ అనేది పెద్ద సమస్యగా మారింది. ఆధార్ అప్ డేట్ కోసం బ్యాంకుల ముందు , ఆధార్ సెంటర్ల ముందు జనం క్యూలు కడుతున్నారు. అందుకే యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(యూడీఐఏ).. పోస్టాఫీస్ ల ద్వారా ఆధార్ సేవలు అందించాలని నిర్ణయించింది. ఇకపై మీ సేవ కేంద్రాలతో పాటు పోస్టాఫీసుల్లో కూడా ఆధార్ సంబంధిత సేవలు పొందొచ్చు. కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేసుకునే వాళ్లు, అడ్రెస్, ఫొటో వంటి మార్పులు చేసుకోవాలనుకునే వాళ్లు దగ్గర్లోని పోస్టాఫీసు అధికారులను సంప్రదించొచ్చు. అయితే ఆధార్ అప్ డేట్స్ సేవలను మరింత సులభతరం చేయడానికి హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ ఓ కొత్త విధానాన్ని అవలంభిస్తోంది. మీ వీధుల్లోనే ఆధార్ సేవలందించేలా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే మలక్‌పేట, నాంపల్లి ప్రాంతాల్లో సేవలు మొదలుపెట్టామని జీపీవో అబిడ్స్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ ప్రసాద్ తెలిపారు. పోస్టాఫీస్ సిబ్బంది లోకల్ లోని కమ్యూనిటీ లేదా కాలనీలకు వచ్చి శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ఇక్కడ ఒకేసారి 50 నుంచి 200 మంది ఆధార్ సేవలు పొందొచ్చు. కొత్తగా ఆధార్ నమోదు లేదా ఫొటో, పేరు, థంబ్, అడ్రస్, ఫోన్ నంబర్ వంటివి అప్ డేట్ చేసుకోవచ్చు. జీపీవోకి వచ్చి దరఖాస్తు చేసుకుంటే మీరు కోరుకున్న చోట 15 రోజుల్లోగా ఆధార్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్తున్నారు.




## లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు.. 21,700 పైన నిఫ్టీ




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మన సూచీలపై ప్రభావం చూపుతున్నాయి.ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 90 పాయింట్లు పెరిగి 72,116 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 13 పాయింట్లు పుంజుకొని 21,724 వద్ద కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.10 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో టైటన్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ, టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్, మారుతీ, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఐటీసీ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి.అమెరికా మార్కెట్లు గతవారాన్ని నష్టాలతో ముగించాయి. ఐరోపా సూచీలూ అదే బాటలో పయనించాయి. ఈవారాన్ని నేడు ఆసియా- పసిఫిక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర గత 24 గంటల వ్యవధిలో 1.13 శాతం తగ్గి 77.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం రూ.1,696.86 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు (%ణ××ం%) రూ.3,497.62 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు.భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది. టెక్ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ ఈవారంలోనే ఫలితాలను ప్రకటించనున్నాయి. డిసెంబరు రిటైల్ ద్రవ్యోల్బణం, నవంబరు పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడనున్నాయి. ఈ వారం స్టాక్ మార్కెట్‌లో 4 కంపెనీలు ఐపీఓల ద్వారా సుమారు రూ.1,100 కోట్ల నిధుల్ని సమీకరించబోతున్నాయి. కౌసల్య లాజిస్టిక్స్ షేరు ఎన్ఎస్ఈ ఎమర్జ్ మార్కెట్‌లో నేడు నమోదు కానుంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఆరోగ్య సిరి ఉసిరి..!

### శీతాకాలంలో ఈ జ్యూస్ తాగితే ఏమౌతుందో తెలుసా..?



ఈ తాగడం వల్ల మొత్తం శరీరానికి ప్రయోజనం చేకూరుతుంది. ఇది ఖచ్చితంగా మీ దినచర్యలో చేర్చుకోవాలి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. మారుతున్న సీజన్లలో ముఖ్యంగా వర్షాకాలం, శీతాకాలంలో దీనిని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది. ఉసిరి ఆరోగ్య సిరి.. ఇది మనిషికి ప్రకృతి ప్రసాదించిన అమృతం..! దీనికి చాలా లక్షణాలు ఉన్నాయి. అందుంకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఆమ్లా జ్యూస్ తాగడం వల్ల మొత్తం శరీరానికి ప్రయోజనం చేకూరుతుంది. ఇది ఖచ్చితంగా మీ దినచర్యలో చేర్చుకోవాలి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. మారుతున్న సీజన్లలో ముఖ్యంగా వర్షాకాలం, శీతాకాలంలో దీనిని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది. శీతాకాలంలో కూడా మీరు ఆమ్లా జ్యూస్ తాగవచ్చు. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది కాలానుగుణ వ్యాధులను నివారించడానికి, శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి కాపాడుతుంది.మారుతున్న సీజన్లలో మీరు ఉదయం ఖాళీ కడుపుతో లేదా వ్యాయామం తర్వాత దీనిని తీసుకోవచ్చు. తొలుత మీరు కేవలం 20-30 మోతాదులో ఉసిరి జ్యూ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. మీకు రుచి నచ్చకపోతే, అందులో మరిన్ని నీళ్లు కలిపి తాగొచ్చు. రుచి చాలా పుల్లగా ఉంటే కొద్దిగా తేనె లేదా చిటికెడు నల్ల ఉప్పును కలుపుకోవచ్చు. ముందుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఆమ్లా జ్యూస్ ఆ తరువాత మీకు కావాల్సిన రుచిని యాడ్ చేసుకోవచ్చు.ఆమ్లా జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:ఉసిరి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇది క్లోమమును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది. ఉసిరి రసంలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు జుట్టును బలంగా, మందంగా, మెరిసేలా చేస్తాయి. ఇది ముడతలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం, ఆమ్లత్వం, వాయువు వంటి కడుపు సమస్యలను తొలగిస్తుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.మారుతున్న రుతువులలో అధికంగా ఆమ్లా రసం తాగడం వల్ల ప్రతికూల ప్రభావాలు కూడా ఉంటాయి. పరిమాణాన్ని జాగ్రత్తగా చూసుకోండి. అధికంగా ఆమ్లా రసం తాగడం వల్ల ఆమ్లత్వం, గుండెల్లో మంట వస్తుంది. వాణిజ్యపరంగా లభించే రసం కాకుండా తాజాగా ఇంట్లో తయారుచేసిన రసం తాగండి. ఎందుకంటే ఇందులో ప్రిజర్వేటివ్‌లు ఉండవు.

## గుమ్మడి గింజల్ని రెగ్యులర్‌గా తింటున్నారా..? శరీరంలో జరిగేది ఇదే..!



గుమ్మడికాయ.. దాదాపు ప్రతి ఇంట్లోనూ ఏదో ఒక సందర్భంలో తప్పనిసరిగా చూసి, ఉపయోగించి ఉంటారు.. ముఖ్యంగా పండుగల సమయంలో ఇల్లు, ఆఫీసులు, వ్యాపారలకు దిష్టి తీసేందుకు ఎక్కువగా వాడుతుంటారు. అలాగే, దిష్టి తగల కుండా పసుపు, కుంకుమలతో అలం కరించి ఎదురుగా ఇల్లు,ఆఫీసుల బయట రూఫ్‌కి కడుతుంటారు. అలాటే, కొందరు రకరకాలుగా వండుకుని తింటారు. కూర, సాంబార్, స్వీట్స్ ఇలా చాలా వెరైటీలు తయారు చేస్తారు. అయితే, ఈ సారి మీరు గుమ్మడి కాయను కోసినప్పుడు దాని విత్తనాలు కనిపిస్తే వదలకండి. అవేవో పనికిరాని చెత్తగా భావించి చెత్తబుట్టలో వేసారంటే మీరు చాలా నష్టపోతారు. ఎందుకంటే.. ఈ విత్తనాలు అద్భుతమైన ఆరోగ్యాన్ని ప్రసాదించే ఆరోగ్య సిరులు అంటున్నారు ఆయుర్వేదా పోషకాహార నిపుణులు. ఆయా లాభాలేంటో ఇక్కడ చూద్దాం.. గుమ్మడికాయ లాగే, దాని గింజలు కూడా పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, కొవ్వు, విటమిన్ సి, విటమిన్ కె, భాస్వరం, మాంగనీస్, మెగ్నీషియం ఉన్నాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా గుండె రోగుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. కాబట్టి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. గుండెపోటును నివారించడానికి, ప్రతిరోజూ సుమారు 2 గ్రాముల గుమ్మడికాయ గింజలను తినమని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడికాయ గింజలలో ఉండే పొటాషియం, ఫైబర్, విటమిన్ సి మన హృదయాలను ప్రమాదం నుండి రక్షిస్తాయి. అలాగే, వయసు పెరిగే కొద్దీ కీళ్ల నొప్పులు చాలా ఇబ్బందికరంగా మారుతాయి. ఆర్థరైటిస్ నుండి ఉపశమనం పొందడానికి, మీరు గుమ్మడికాయ గింజలను తినవచ్చు, ఎందుకంటే ఇది సహజ మూలికలా పనిచేస్తుంది. నొప్పి నుండి ఉపశమనం అందిస్తుంది. అంతేకాదు%ౌ% నిద్రలేమికి కూడ ఇది దివ్యౌషధంగా పనిచేస్తుంది. నేటి బిజీ లైఫ్‌స్టైల్, నిద్ర లేకపోవడం వల్ల, ప్రజలు రోజంతా అలసటను ఎదుర్కొంటారు. అటువంటి పరిస్థితిలో గుమ్మడి గింజలు మీకు ఎంతో మేలు చేస్తాయి. ఇది రక్. శక్తిని పెంచుతుంది. అప్పుడు మీరు కొత్త ఉత్సాహంతో పని చేయగలుగుతారు. వీటిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది సరైన జీర్ణక్రియను నిర్వహించడానికి సహాయపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. గుమ్మడికాయ గింజలలో విటమిన్ ఇ, మెగ్నీషియం, ఐరన్, జింక్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. గుమ్మడికాయ గింజలలో పుష్కలంగా కనిపిస్తాయి. గుమ్మడికాయ గింజల్లో ఉండే మెగ్నీషియం, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. గుమ్మడికాయ గింజలు జింక్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండటం వల్ల, అవి మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వ్యాధులతో పోరాడే మన సామర్థ్యాన్ని పెంచుతాయి. గుమ్మడికాయ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.గుమ్మడికాయ గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. నిద్రలేమి నుండి ఉపశమనం కలిగిస్తుంది. గుమ్మడికాయ గింజలు అధిక ఫైబర్, ప్రోటీన్ కంటెంట్ కారణంగా అవి మిమ్మల్ని కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

## గుంపుల గ్రామంలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై దికొండ రమేష్



ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 30 (అక్షరం న్యూస్)ఓదెల మండలంలోని గుంపుల గ్రామ ప్రధాన రహదారిపై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ దీకొండ రమేష్ ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత పాటించాలని వాహనాలకు ధృవీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ నంబర్ ప్లేట్స్ తప్పకుండా ఉండేలా చూడాలని లేనిపక్షంలో వాహనాలను సీల్ చేయడం జరుగుతుందని అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనదారులు రూల్స్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ అన్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయి అని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనం సీల్ చేయడం జరుగుతుందని తెలిపారు

## వరద నీటి ఉద్యృతికి ఎద్దు మృతి... రూ.80 వేల నష్టం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 30: అకాల వర్షంతో ఒక్కసారిగా వరద నీరు పశువుల కొట్టంలోకి చొచ్చుక రావడంతో కొట్టంలో కట్టేసిన ఎద్దు దుర్మరణం చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. మండల కేం ద్రానికి చెందిన ద్యావర సత్తయ్య తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న పశువుల కొట్టంలో బుధవారం రెండు ఎద్దులను కట్టేసి ఇంటికెళ్లాడు. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వెల్ది వాగు పొంగి పొర్లడంతో వరద నీరు పంట పొలాల గుండా ఒక్కసారిగా పశువుల కొట్టంలోకి చేరడంతో కొట్టంలో కట్టేసిన సుమారు రూ. 80 వేల విలువైన ఎద్దు వరద నీటిలో చిక్కుకొని మృతి చెందింది. మరో ఎద్దును ప్రాణాలకు తెగించి రైతు సత్తయ్య వరద నీటి గుండా ఈదుతూ వెళ్లి కొట్టంలో ఎద్దును కట్టేసిన తాడును విప్పడంతో వరద నీటిలో ఈదు కుంటూ ఎద్దు తన ప్రాణాలను రక్షించుకుంది, వరద నీటిలో మునిగి ఎద్దు మృతి చెందడంతో రూ. 80 వేల నష్టం జరిగిందని బాధిత రైతు రోదిస్తు తెలిపాడు. బాధిత రైతును ప్రభుత్వం అదుకోవాలని, జిల్లా కలెక్టర్ ను సహచర రైతులు కోరుతున్నారు

## కన్నాయపల్లి వాగును పరిశీలించిన గ్రంధాలయ చైర్మన్



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 30: మండలంలోని కన్నయ్య పల్లి గ్రామంలో వర్షాకాలంలో వచ్చే వాగు వలన ప్రజలు, రైతులు, పడుతున్న ఇబ్బందిని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు గురువారం ఆయన స్వయంగా పరిశీలించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని వాగు సమస్యను ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి నిర్మించే విధంగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ కోళ్ల రవి గౌడ్, జిల్లా యువజన నాయకులు లోనే శ్రవణ్ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు

## క్షేత్ర స్థాయిలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 30: అకాల వర్షంతో అతలాకుతలమైన వ్యవస్థను చక్కదిద్దడానికి క్షేత్ర స్థాయిలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ సత్వర చర్యలు తీసుకోవాలనికలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అకాల వర్షంతో మండల కేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై వరద నీటితో తలెత్తిన వాహనాల రాకపోకలకు అంతరాయం కల్పించిన ప్రదేశాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి మరోసారి వరద నీరు జాతీయ రహదారి పైకి రాకుండ సంబందిత అదికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండేలగూడెం. గ్రామంలో వాగులోకి భారీ వృక్షాలు కొట్టుక రావడంతో వరద నీరు నిలిచి పోవడం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. అనంతరం కలెక్టర్ నిడిగొండలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న వాతావరణం దృష్ట్యా ..రైతులు కూడా తేమ శాతం వచ్చాకనే ధాన్యాన్ని కనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. రైతులకు అధైర్యపడొద్దని భరోసా కల్పించాల్సి బాధ్యత అధికారులపై ఉందని, తడిసిన ధాన్యాన్ని అరబెట్టుకునేందుకు రైతులకు టార్పాలిన్లను రైతులకు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో జనగామ వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీవో గోపిరామ్, తహసీల్దార్ పణికిషోర్, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం వేగవంతం చేయాలి పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 30(అక్షరం న్యూస్)

ఓదెల మండలం శనగొండ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు తప్పనిసరిగా ఒక వారం రోజులలోపు పనులు ప్రారంభించాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున మరింత ఆలస్యం చేయరాదని హెచ్చరించారు. గ్రామాల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే పంచాయతీ టాక్స్ కలెక్షన్ విషయమై అక్టోబర్ 31వ తేదీ నాటికి 50 శాతం, నవంబర్ నెలాఖరుకు 100 శాతం వసూలు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పురోగతిని గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి. తిరుపతి, ఎం.డి. షబ్బీర్ పాష పంచాయతీ సెక్రటరీ, ఎపిఎం, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలి వీర బుచ్చయ్య





ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 30(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర బుచ్చయ్య మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 3 నుండి 11 వరకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. గ్రామాలలో పరిశుభ్రతతో పాటు ప్రజా సౌకర్యాల పరిరక్షణలో అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మంచినీటి సరఫరా సమస్యలు, వీధి దీపాల థర్డ్ వైర్ సంబంధిత లోపాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో గ్రామ ప్రజల భాగస్వామ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జి. తిరుపతి, ఎంపిఓ ఎం.డి. షబ్బీర్ పాష, పంచాయతీ కార్యదర్శులు, ఈ-పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం

- 72 యూనిట్ల రక్తం సేకరణ.
- అభినందించిన కరీంనగర్ సిపి గౌస్ అలం
- జమ్మికుంటలో చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభించిన సిపి గౌస్ అలం



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 30/అక్షరం న్యూస్: పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రజల సహకారంతో 72 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం హాజరై సిబ్బందిని అభినందించారు. సేకరించిన 72 యూనిట్ల రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో బ్లడ్ బ్యాంక్ సెంటర్ కు అందజేసినట్లు సిపి తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన జిమ్మును ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ చిన్నారుల మానసిక ఉల్లాసం కొరకు, పోలీస్ సిబ్బంది దృఢత్వం కోసం ఈ సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. పోలీస్ స్టేషన్లో చిల్డ్రన్ పార్క్ జిమ్ ఏర్పాటు చేయడం పట్ల ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి



ప్రస్తుత పరిస్థితులు శాంతిభద్రతల కొరకు తీసుకుంటున్న చర్యల పైన పోలీస్ అధికారం అడిగి తెలుసుకుని పలు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మాధవి, జమ్మికుంట హుజురాబాద్ సీఐ లు ఎస్ఐలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.
- బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్.



శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 30/అక్షరం న్యూస్:-

బుధవారం కురిసిన అకాల వర్షానికి మండలంలో నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కొట్టుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించి, పై నుండి వస్తున్న వాగు ఉధృతి పెరగడంతో మార్కెట్ యార్డులోకి కూడా నీళ్లు వచ్చి రైతుల ధాన్యం మొత్తం కొట్టుకపోవడంతో రైతులు విలపించగా వారిని ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, మండలంలో పలు గ్రామాల్లో చేతికొచ్చిన పంట నీట మునగడంతో చాలామంది రైతులు నష్టపోయారని వారికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిజేపి రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## గోడ్డలితో కోడలి బంధువుల దాడి! అత్త మృతి..

**భర్తకు తీవ్ర గాయాలు.**



శంకరపట్నం/ కరీంనగర్/అక్టోబర్ 30/అక్షరం న్యూస్:-శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో తల్లి,కొడుకుల పై గొడ్డలితో కోడలు కుటుంబ సభ్యులు దాడి చేయగా గడ్డం మల్లవ్వ మృతి చెందింది.గ్రామస్తుల కథనం మేరకు గడ్డం రాజు గతంలో వివాహం జరిగక మొదటి భార్య పిల్లలతో సహా మృతి చెందింది. రాజుకు చొప్పదండి మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన స్వప్నతో 8 సంవత్సరాల క్రితం రెండో వివాహం జరిగింది. స్వప్నకు సంతానం కలవకపోవడంతో అత్త,భర్త విడాకులు ఇవ్వమని అడగడంతో స్వప్న విడాకులు ఇవ్వను మరొక వివాహం చేసుకోమని తెలపడంతో కుటుంబ కలహాలు మొదలయ్యాయి.గురువారం స్వప్న తమ్ముడు కడారి శేఖర్,అత్త,మరో యువకుడితో కలిసి గడ్డం మల్లవ్వ, గడ్డం రాజు లపై గొడ్డలతో దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సంఘటనలో మల్లవ్వ చికిత్స పొందుతూ మృతి చెందగా ,రాజు పరిస్థితి విషమంగా ఉంది.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ వివరాలను నమోదు చేసుకున్నారు.

## వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 30/అక్షరం న్యూస్:



రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో పంటలు నీట మునిగి అనేకమంది రైతులు తీవ్రంగా పోయారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు కోరారు. వరి,పత్తి,మొక్కజొన్న పంటలకు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి వర్షాలు పడడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లను ఓపెన్ చేసి చేతులు దులుపుకుందని సంపత్ రావు దుయ్యబట్టాడు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో వర్షాలు పడి ధ్యానం మొత్తం తడిసి రైతులు తీవ్రంగ నష్టపోయారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం తెచ్చిన రైతులకు సరిపడా టార్పాలిన్ లు ఇవ్వవలసి వుండేదని, కానీ ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రికి జూబ్లీహిల్స్ ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని చురకంటించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రాష్ట్రంలోని రైతులు నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని, రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సంపత్ రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే పంట నష్టం పై వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రైతాంగానికి అండగా బిజెపి ఉద్యమిస్తుందని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతల శ్రీనివాస్..



**గత అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం.. రీకాల్!**

కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 30/అక్షరం న్యూస్: హుజూరాబాద్ అససియేషన్ కు చెందిన సుమారు 30 మంది సీనియర్ జూనియర్ న్యాయవాదులు ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రమేష్ అధ్యక్షతన అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అందరు న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్ న్యాయవాదుల సంక్షేమానికి విరుద్ధంగా, న్యాయవాదులను కించపరుస్తూ, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లను అవమానపరుస్తూ, అడ్వకేట్లు సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఒంటెద్దు పోకడలతో న్యాయవాదులకు అన్యాయం చేస్తున్నందున అందరూ న్యాయవాదులు ఏకపక్షంగా అతన్ని అరుణ్ కుమార్ ను అధ్యక్ష పదవి నుండి రీకాల్ చేస్తూ అతన్ని పదవి నుండి తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగిందన్నారు. అతని స్థానంలో ఉపాధ్యక్ష పదవిలో ఉన్న నూతల శ్రీనివాసును కొత్త అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రెసిడెంట్ నూతన శ్రీనివాస్ కు మాజీ బార్ ప్రెసిడెంట్ అందే వెంకటేశ్వరరావు, బండి కళాధర్, జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల రమేష్, మాజీ జనరల్ సెక్రెటరీ కడార్ల సాంబమూర్తి, ఏబూసి లింగారెడ్డి, కనకం తిరుపతి, ములుగు కొండయ్య, బత్తుల తిరుపతి, కన్నెబోయిన అశోక్, ములుగు సదయ్య, పొట్లపల్లి శ్రీధర్ బాబు తదితరులు అభినందనలు తెలిపారు. కాగా వీరు న్యాయమూర్తులను కలిసి ఈ ఏకగ్రీవ తీర్మాణ ప్రతులను, నూతన అధ్యక్షుడినీ ఎన్నుకున్న దాని గురించి వివరించినట్లు తెలిపారు.

## మత సామర్యంకు అతీతంగా శివాలయంలో అన్నప్రసాద వితరణ

- అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ముస్లిం సోదరి అన్న ప్రసాద వితరణ
- అభినందించిన సేవా సమితి సభ్యులు





కరీంనగర్/జమ్మికుంట/, అక్టోబర్30/అక్షర న్యూస్ :

మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.. పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే.. ఎవరు తిన్నా ఆ అన్నమే.. ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ భాను - ఉస్మాన్ ల కూతురు అస్మా 23 జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమతి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ 200మందికి చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ... తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10మందికి అన్నదానం చేసేదని, అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్పు.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడేనని.. శివుడు, అల్లా అయిన మనే చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబం ను హాజరైన భక్తులు ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు సభ్యులు భాను ని శాలువతో సత్కరించి, కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు గాను అభినందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి రాధిక కొమురవెల్లి వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి - మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను - ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.

## హక్కుల సాధన, పరిరక్షణ ఏఐటీయూసీతోనే సాధ్యం

- కార్మికవర్గం వందేళ్ల ఉత్సావాల్లో భాగస్వామ్యం కావాలి
- డిసెంబర్ 26న ఖమ్మం నగరానికి తరలిరావాలి సిపిఐ జిల్లా కార్యదర్శి: ఎస్ కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 30/అక్షరం న్యూస్ : సిపిఐ వందేళ్ల ఆవిర్భావ ఉత్సావాల్లో సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు భాగస్వామ్యం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పులిపునిచ్చారు. పట్టణంలోని పెద్దబజార్ ఏరియాలో గురువారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ పెద్దబజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 26తో సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తిచేసుకొంటోందని, ఈ సందర్భంగా ఖమ్మంలో జాతీయ స్థాయి శతవసంత బహిరంగ సభ నిర్వహించబోతున్నామని, ఈ ఉత్సావాలను 40దేశాలకు చెందిన ప్రతినిధులు, దేశ నలుమూలల నుంచి కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి లక్ష మందిని తరలించే లక్ష్యంతో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో కార్మికవర్గం ఏఐటీయూసీ జెండానీడలో తమ హక్కులను పరిరక్షించుకొంటూ, నూతన హక్కుల సాధనకోసం పోరాడుతున్నారని, హక్కుల సాధన, పరిరక్షణ కేవలం ఏఐటీయూసీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. అనంతరం సిపిఐ వందేళ్ల ఉత్సావాల ప్రచార కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, తరాల రాజు, నీలం మొగలి, వెలిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి భాద్యత






### కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆన్లైన్ ఓపెన్ హౌస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 30/ అక్షరం/న్యూస్‌బీపోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి భాద్యత అని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా గురువారం న కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందుబాటులో ఉన్న స్కూల్ విద్యార్థులు స్వయంగా ఓపెన్ హౌస్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా డాగ్ స్క్వాడ్ (పోలీసు జాగిలాలు), అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని వివరించారు.అలాగే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, షీ టీం, సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ ప్రాముఖ్యత, ఫింగర్ ప్రింట్స్,క్లూస్ టీం వంటి వాటిని గురించి విద్యార్థులకు పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలను వివరించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,1టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,భరోసా సెంటర్ ఎస్సై అరుణ, షీ టీం ఆర్ఎస్సై రమాదేవి మరియు ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం అధికారులు, డాగ్ స్క్వాడ్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

- వాగులు, వంకల వద్ద ప్రజలను అప్రమత్తం చేయాలీ
- అత్యవసర వైద్య సేవలను తక్షణం అందుబాటులో ఉంచాలీ
- తుఫాను ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో నేడు ఏరియల్ సర్వే నిర్వహించనున్న సీఎం
- అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 30/ అక్షరం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా తుఫాను ప్రభావం ఉన్న జిల్లాల్లో ప్రభుత్వం పూర్తిస్థాయి అప్రమత్తతతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాష్ట్రంలోని16 జిల్లాల్లో తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాలు సమన్వయంతో అత్యవసర చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు . గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి పరిస్థితులను సమీక్షించారు. భద్రతా, సహాయక చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నాను. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి, పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలిస్తాను, అని ముఖ్యమంత్రి తెలిపారు.

తుఫాను ప్రభావిత జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు అండగా నిలవాలని, ప్రతి స్థాయిలో అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. "ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎవరి ప్రాణ నష్టం జరగకూడదు, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అధికారులు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉండాలి," అని సీఎం అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదకర ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేయాలని, వాగులు, వంకల వద్ద ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అవసరమైనచోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని, అత్యవసర వైద్య సేవలను తక్షణం అందుబాటులో ఉంచాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలించడమే కాక, డ్రోన్ల ద్వారా తాగునీరు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. వరంగల్‌లో వరద బాధితులకు సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను తక్షణం అక్కడికి తరలించాలని, హైడ్రా సిబ్బంది మరియు సహాయక సామాగ్రిని వినియోగించి ప్రజలకు తక్షణ సాయం అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి మరియు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.

### తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్....

టేకులపల్లి మండలంలోని తంగిళ్ళ తండా గ్రామంలో గురువారం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని సమీక్షించారు. పొలంలో నీరు నిల్వ ఉండటం వల్ల పంట మరింత నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నందున వెంటనే నీటి నిల్వను తొలగించి, వరి కోతను త్వరితగతిన చేపట్టాలని రైతులకు సూచించారు. పంట నష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ పత్తి సాగు చేస్తున్న రైతులు పత్తి అనంతరం మునగ సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు. మునగ సాగు చేయడం ద్వారా ఇప్పటికే జిల్లాలో చాలామంది రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు, ముఖ్యంగా బోరు సౌకర్యం ఉన్న వారు, సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

కలెక్టర్ రైతులకు సమీకృత వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయం పట్ల సృజనాత్మక దృష్టితో ముందుకు సాగుతూ, పంటలతో పాటు కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, గేదెల పెంపకం, చేపల పెంపకం, కూరగాయల సాగు వంటి అనుబంధ జీవనోపాధులను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం విస్తృతమవుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా వ్యవసాయం స్థిరంగా నిలవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన వివరించారు. పంట రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతోపాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు జరుగుతుండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రతి రైతు సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏ డి ఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ మరియు సంబంధిత శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్ తో పాటు మెడికల్ కార్డ్ రెన్యువల్ చెయ్యాలి

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిఎం పర్సనల్ కి వినతిపత్రం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 30/అక్షరం న్యూస్

ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో సమర్పించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల మెడికల్ కార్డ్ రెన్యువల్ చెయ్యాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పెన్షన్ రెన్యువల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి యాజమాన్యంతో కలసి చేపట్టిన కార్యక్రమాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు స్వాగతిస్తుందని తెలిపారు, కాని సింగరేణి విశ్రాంతి ఉద్యోగులు ప్రతి సంవత్సరం పెన్షన్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ తో పాటు సింగరేణి యాజమాన్యం జారీ చేసిన కంట్రిబ్యూటరీ పోస్ట్ ? ర్కిటెర్ మెడికేర్ స్కీం(సిపిఆర్ఎంఎస్) మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు రిటైర్డ్ ఉద్యోగితో పాటు భాగస్వామి కూడా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరముందని, పెన్షన్ కొరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ వారికి, సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ కొరకు సింగరేణికి సమర్పించాలని, సిఎంపీఎఫ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో సిపిఆర్ఎంఎస్ కార్డు రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ వారు నిర్వహించే డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0 స్పెషల్ డ్రైవ్ శిబిరాల్లో కొంతమంది విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను నియమించి రిటైర్డ్ ఉద్యోగుల సిపిఆర్ఎస్ కార్డు రెన్యువల్ చేయడం వలన విశ్రాంతి ఉద్యోగులకు శ్రమ తగ్గడానికి దోహద పడుతుందని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల తరుపున యాజమాన్యాన్ని మెమోరాండం ద్వారా కోరారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవాళ్లు మంతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, వంగ వెంకట్, క్రిస్టోఫర్, హుమాయూన్, రాజేశ్వరరావు,బండారి మల్లయ్య, మధుకృష్ణ, అబ్బాస్, అలీ, షబ్బీర్, అల్లి మోహన్,మరియు తాతిదారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609